# అతీతురాలు

రచన:
శ్రీమతి పతానేని శ్రీశైల భ్రమరాంభ.

జీవితం సంసారానికి, సంఘానికి. దాని కట్టుబాట్లకూ ప్రతిబింబం. మనసు ఆలోచనలకూ, ఆచరణకూ ఆధారం. జీవితం అనే భవనంలో మనస్సు అనె మంచి మంచి ఉన్నతాశయాలతో కాంతి రేఖలు ప్రసరింప చేసుకొంటూ, తమ తరువాత వాను తమ అడుగుజాడల్లో నడిచేటట్లుగా ప్రవర్తిస్తూ, తమలోని మంచి లోకానికి చూపించి తరించిన నారి జీవితాలే ధన్యమౌతాయి. ఏవో చిన్నచిన్న సంఘటనల వల్ల మనస్సును వ్యాకులత పెట్టుకుని మధనపడ్డం కంటె 'అహ'నికి తిలోదకాలిచ్చి, మనస్సాక్షిని ఆధారం చేసుకుని చేతులు మంచిని చేస్తూ కాలాన్ని దొర్లించే జీనితమే ఉత్తమం అనిపించుకుంటుంది. లోకం ఏప్పుడూ తమతో కలిసి జట్టూ పట్టాలు వెయ్యని వ్యక్తుల్ని అపనిందలతో మాట్లుపొడిచి, సింహ గర్జన చేస్తూ, అవకాశం లభిస్తే కబళించడాదికే ప్రయత్నిస్తుంది. వారితో పోరాడి నిజాన్ని నిరూపించడానికే సిద్ధపడి, ఆ పద్మవ్యూహాన్ని భేదించడానికి ప్రయత్నాలు చేస్తూ, వెలుగువీడల జంఝూటంలో కొట్టుకుంటూ ఒడ్డుకు చేరకుండానే ఈజీవితమనే తెర జారుకుంటుంది. ఇల్లాంటి నీటిబుడిగల్లాంటి తుంప్రీలను లక్ష్యపెట్టకుండా జీవిత బాటులో ఆదర్శంగా నడిచిపోయినవారే సామాన్య మానవులకు ఓ మెట్టుపైనివారు అటువంటివారే లోకానికి అతీతులుగా కూడా కన్పిస్తుంటారు. అట్టి అతీతుల్లో కెల్లా ఊహాతీతమైన అతీతురాలు శకుంతలా దేవి.

శకుంతలగారింట్లో తన చిన్నతనంలో పుష్కరం క్రిందట కాపురం వుండేవారు. మళ్ళీ ఈనాటికి తను భార్యా బిడ్డలతో ఆ యింటికి కాపురం వచ్చారు.

ఆ నాడు తను ఆ యింట్లోకి వచ్చిననాడే 'అక్కా' అని శకుంతలని పిలవడం; 'తమ్ముడూ!' అని ఆమె తల నిమరడం, అక్క నడుంకి రెండుచేతులూ చుట్టేసి పట్టుకునేసరికి ఆప్యాయతగా 'రాజూ!' అంటూ చేరదీసుకున్న దృశ్యం తరగని ముద్రలా తనలో నిల్చిపోయింది. ఈనాడు ఆమెను గురించి తల్చుకుంటూంటే కళ్లల్లో అశ్రువులు తనకు తెలీకుండానే క్రింద రాలుతున్నాయి.

"అనగనగా ఒక రాణి
ఆ రాణికి నోరులేని పశిపాపలపై ఎంతో జాలి.
పశిపాపల పెట్టి పుట్టని పాపీ యాజీవి.
పాపలకోసం పరితపించె నా పతితపావనీ."

అనేపాట ఆ హాలులో నాల్గుగోడలూ నిత్యం వెయ్యి స్వరాలుతో ధ్వనిస్తూన్నట్లే వుంటాయి. ఆ వేదనాభరితమైన ఆ స్వరం ఆలకించిన ప్రతీ దయార్ద్రహృదయం నిజంగా నీరై ఏరులా పారుతుంది...గుండె స్తంభించిపోతుంది.

ముప్పై వసంతాలు నిండకపోయినా అరవైయేళ్ళ జీవితానుభవాన్ని సంపాదించింది శకుంతలాదేవి. ఆమె గొప్ప ఆశయంతో దేన్నో ఆధారంగా తీసుకుని హేతువు కందని రీతిలో సాగిస్తోంది జీవితం.

ఎన్నోసార్లు జీవితంలో ఎదురు దెబ్బలు తింటోన్నా, గతించిన దుర్భరకాఠిన్యపుస్మృతులు మనస్సును రంపపుకోత పెడుతున్నా-తన జీవితాధ్యాయాల్లో ప్రతీ వసంతంలో తగిలిన గాయాలు గుండెలపై విలయతాండవం చేస్తోంటే, సహనాన్నంతా కూడదీసుకుని తల ఎత్తే వేదనలను త్రొక్కిపెట్టే ప్రయత్నంలో విడిచే వేడి నిట్టూర్పుల్లా కిన్నెర స్వరాలకు తాళాలు వేస్తున్నట్లు ఆవేదనంతా ఆ పాటలో క్రక్కుతూన్నట్లుంటుంది.

రాళ్లను కరిగించేరాగం...గుండెలు పగిలే తాళం... రాగానుభూతిని పొందుతూ కంపించే హృదయం!

"పాపను ఇచ్చి జీవితాకాశంలో మెరుపే కల్గించీ
జీవన జ్యోతిగా పాపను చూచి ఆనందించే ఆ రాణీ!
మరుక్షణంబులో మానసాంబుధిలో
ఉల్లోలంబౌ కల్లోలం రేకెత్తించీ
పాపను విధికారాశి గొంపోవా కారుచీకటూ
దుఃఖ రాకాశీ బారచాచి నలుదిశలూ
యీ రాణీ మనసంతా అంధకారంలో నిండీ
అనందించుటయే యీ దేవుని లీలా."

కోటిమూలుగు లొక్కసారిగా నిలచి మానవుల వ్యథలను తీర్చే దైవాన్ని ప్రశ్నిస్తూన్నట్లుంది ఆ స్వరం! ఒంటరిగా నిస్సహాయంగా నిల్చింది,

'కటికి చీకటిలో కళ్ళంటశ్రుధారలతో
చిలికి సిధిలంబై తన బాధనంతా
కథగనాలాపించి కరగించియీరాణి

వ్యథిత హృదయంబుతో నేతలతో జీవించి
మట్టిబొమ్మవోలె మసులుమాయుండె యీ రాణీ॥
అనగనగా ఒక రాణి..........''

మనసులో ఉన్న ఆవేదన, బాధ శకుంతలాదేవి తన పాటల్లో పొదిగి గొంతెత్తి పాడుతూంటే; రాళ్ళు కూడా ఆ విషాదానికి కరిగి వరదలై ప్రవహిస్తాయా అన్నట్లుండేది, ఆమె అంతర్యములోని సంక్షోభం అక్షరాల కూర్పుతో - తీవ్రమయిన నిట్టూర్పులతో ఉవ్వెత్తునా తరంగాలుగా బయటకు వస్తుండేది.

ఎన్నోసార్లు కోటి కావ్యాలకు సరిపోయినంత గాథగా ఆమె అదే పాటను పాడ్తూంటే ఓనాడు రాజు మనస్సుండబట్టలేక అడిగాడు.

'శకుంతలాదేవీ! మీరెన్నో కథలు వ్రాస్తారు. భావానుగుణ్యంగా, రాగాలు కట్టి పాటలు పాడ్తారు-కాని ఆ ఒక్క పాటను ఎందుకలా కోటి ప్రత్యేకలతో పాడ్తారు? వినేవారి మనస్సుల్ని దారుణంగా చెదరగొడ్తూ హృదయాన్ని క్షోభింపచేసే ఆ పాటంటే మీకెందుకింత...'

'ఓ! అదా?...' అంటూంటేనే మళ్ళీ యింక ఆమెను యెదరు ప్రశ్నించలేకపోయాడు రాజు—

ఆమె హృదములో ఏం భావాలుండేవో; ఆమె చూపులు మాత్రము పాతాళపు లోతుల్ని పరికిస్తున్నట్లుండేవి.

'అక్కా: ఆ పాటలోని విలువ ఏమిటో నాకు చెప్పరా?' అని మళ్ళీ అడిగాడు రాజు.


ఆమె ఏదో చెప్పాలనుకుని రాజు కళ్ళల్లోకి నిశ్చల దృష్టితో నిశితంగా చూసింది. మళ్ళీ ముభావంగా తల వంచేసుకుంది.

అయినా రాజుకి అక్కవల్ల ఆ పాటలోని ప్రాముఖ్యతని తెల్సుకోవాలనే పట్టుదల హెచ్చయింది.

'అక్కా! ఏమిటీ విషాదానికి? మీకెందుకీమనోవ్యథ? మీ హదయంలోని ఆవేదన ఏమటో నాతో చెప్పి తీరాలి. శకుంతలాదేవీ! మీ చిన్న తమ్ముని మంకు పట్టుకు మన్నించండి.'

'త...మ్ము...డూ!'

అవును తముణ్ని కాబట్టే...సర్వకాల సర్వావస్థ


బావుటా బీడీలు
ఉత్తమమైనది!

ఎలప్పుడూ మా బావుటా బీడీలనే
ఉపయోగించి ఆనందము, ఆరోగ్యము
పొందండి.

**SHAIK ISMAIL & SON.**
**MADRAS-21**

లతోను మీ శుభ సౌభాగ్యాన్ని కాంక్షించే తమ్ముణ్ని కాబట్టే అడుగుతున్నా... నా కుతూహలం కోటి స్వరాలతో తొందరచేసి మిమ్మల్నడుగుతోంది. నా ఆరాటం తిరుగుబాటు చేస్తోంటే తట్టుకోలేక మిమ్మల్ని అడుగుతున్నా-మీరు చెప్పక తప్పదు!'

'నా జీవిత గాథ తెల్సుకునీ-వినీ ఎవరు చేయగలిగిందేమీయులేదు.' ఎంతో నెమ్మదిగా అంది శకుంతలా దేవి—

'మీకు ఇల్లూ వాకిలీ, ధనం అన్నీ ఉన్నాయ్. ఎందుకింత విచారం?' అంటూ తన చిన్న హృదయంలోని భావం వ్యక్తం చేశాడు రాజూ.

'నన్నువ్వర్థం చేసుకోలేవు రాజూ!'

'కొంచెమైనా చెప్పకూడదా?'

'బాబూ!' అని ఆమె అతన్ని వారిస్తోంటే భాషలకందని మాతృవాత్సల్యం ఆ రెండక్షరాలకూ అమరత్వాన్ని కల్గిస్తోంది.

'చెప్పండి. మీలోని అంతర్వేదన ఏదో తెల్సుకునే వరకూ నేనిక్కడనుంచి కదలను.'

ఆమె నిశ్శబ్దంగా కూర్చుంది. ఆ ఇంట్లోనూ, ఆమె జీవితంలోనూ ఊహించుకోలేని గాఢమైన నిశ్శబ్దం...

ఆమె లేచి గదిలోకి వెళ్ళి మంచంమీద పడుకుని దిండులో తలదూర్చి తడిపింది. అయినా రాజు ఆమెను అనుసరించి మళ్ళి రెట్టించి అడిగాడు—

'నా జీవితంలో సుఖం, శాంతి, కరువయ్యాయి. నా బ్రతుకే భారం...' అంది ఎంతో బరువుగా.

* * *

ఓ రోజు ఆమె యింట్లోకి రాబోతూంటే ప్రక్కవాటాలోంచి కొన్ని మాటలు విన్పించాయి.

'అసలా పిల్ల నిజంగా యీవిడకు పుట్టిందో; లేకపోతే, ఏ హాస్పత్రిలో అనాథబిడ్డనో తీసుకొచ్చిందో! ఏదో చచ్చింది! పీడ వదిలింది...నిక్షేపంలా మా పిల్లాణ్ణి పెంచుకోరాదూ?' అంటూ ముక్కు మూతి త్రిప్పుకుంటూ అంటూన్న ప్రక్కింటి ఆవిడమాటలు ములుకుల్లా రాజు చెవుల్లో దూరాయి. ఆ మాటలు రాజు విన్నాడుకదా అనే సంతృప్తితో ఆ ప్రక్కింటామె తృప్తిగా బయటకొచ్చి చూచింది.

రాజుకి ఆ చూపులు, ఆమె మాటలు గుండెలమీద సుమ్మెటతో కొట్టినట్టుగా అయింది. ఎట్లాగో అడుగులో అడుగు వేసుకుంటూ లోపలికొస్తూంటే లోపలినుంచి శకుంతలాదేవి కంఠస్వరం విన్పిస్తూంటే గుమ్మంలోనే టక్కున ఆగిపోయాడు.

'చిన్నారి పొన్నారి చిట్టిపాపలగూడీ
ఆటపాటలతో ఆనందించే భాగ్యమేలేదా?
ఆ వేదనలతో అంత మొందుటేనా?
అంతే నా తలవ్రాతింతేనా ఓ దేవా! యీ రాణికి!?'

ఆమె అల్లా పాడుతూంటే, శిలలుకూడా కరిగి కన్నీరు కారుస్తూంటే ఇంక సామాన్యుల మాట చెప్పాలా?

అడుగులో అడుగు వేసుకుంటూ భారంగా లోపలికొస్తున్నాడు రాజు - ప్రక్కగదిలో నుంచి ఆమె భర్త కూడా, ఆయన బంధువులతో ఆ పిల్లకంటే శకుంతలే చచ్చి పాబ బ్రతికుంటే తీరిపోయేది. కన్నకూతురు పోయిందని మాటకన్నా వానినోటంట ఒక్కసారి కూడా వినలేదు. అతనిమాటల్నే రెట్టించి, కొమ్మలు, రెమ్మలు, చిలకలు, నలవలు సృష్టించి ఎన్నో విధాల అడిపోస్తోంది శకుంతలాదేవిని.

ఇంక ఎవరిమాటలూ వినలేక తిన్నగా శకుంతలాదేవి ముందుకు వెళ్ళాడు రాజు. అక్కడకు కూడా వారిమాటలన్నీ స్పష్టంగా విన్పిస్తూనే వున్నాయి. అయినా ఈ లోకపు రాగద్వేషాలతో, మంచి చెడ్డలతో వారి విమర్శలతో ఏ ప్రమేయాలు లేకుండా బురదలో విలచిన పద్మంలా...వారి మాటలతాలూకు ఛాయలు కూడా తనపై ప్రసరించనీయకుండా.

తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో ఎల్లా నిలబడగల్గిందీ శకుంతలాదేవి? ప్రక్కగదిలో నుంచి దూషణ మరోగది నుంచి సాధింపులు; ఇంకోవైపు అపనిందలు - ఇవన్నీ విన్పించుకోకుండా ఆమె హృదయకవాటాలు బిగుంచుకొందా? విన్పించినా బురదలోని కుమ్మరిపురుగులా ఆమెకు అంటడం లేదా? ఇంక ఆమె హృదయానికి ఔన్నత్యానికి విలువ కట్టడం తనకు అసాధ్యం అనుకున్నాడు రాజు.

'రాజూ!' అని లోనికాహ్వానించింది.

శకుంతలా దేవిని గురించి ఎవరు ఏవిధంగా అనుకుంటున్నారో అన్నీ వివరంగా చెప్పాడు రాజు. అన్నీ వింటున్నప్పుడు కూడా ఆమె ఆవేశపడలేదు; అహంకారం లేదు; అసహ్యించుకోలేదు; అంతా వింటూ శూన్యంలోకి చూస్తున్నట్లుగా చూసింది.

ఆ చూపులు, ఉపేక్షా భావం చూస్తే లోకానికంతకీ ఆమె ఎంతో ఉన్నత పీఠంలో వుందా అనిపించింది రాజుకి.

* * *

హైస్కూలు చదువు పూర్తయి కాలేజీలో చేరబోయే ముందు శకుంతలాదేవి వద్ద శెలవు తీసుకోడానికి వచ్చాడు రాజు.

'అక్కా దేనికోసమో నీ మనస్సులో ఎప్పుడూ ఆరాటపడ్తూంటావు. ఇప్పటికైనా చెప్పకూడదా? నువ్వెందుకాపాట తర్చుగా పాడ్తుంటావ్?'

'రాజూ! ఈనాడు నీ కర్థంకాదు. కానీ మళ్ళీ ఎప్పటికైనా పెద్దవాడివై ఇక్కడికొస్తే; అప్పుడు నేను బ్రతికుంటే...ఒక్కటి మాత్రం గుర్తుంచుకో! మనస్సుకు చికాకు కలిగినప్పుడు. భరింపరాని బాధ దుఃఖం ఎదురొన్నప్పుడు ఆవేదనాభరితమైన హృదయంలో ఏదో ఒక మహోజ్వల శక్తి ప్రవేశిస్తుంది. ఆ మహా విరక్తి వల్ల ఒక్కొక్క జీవి ఒక్కొక్క విధంగా మారిపోతాడు. జీవితంలో ఓడిపోయిన షెల్లీ వ్రాసిన మనోవేదన ఒక మహా కావ్యమైంది. ఎటు చూచినా జీవితంలో నిరాశా - ఆశాభంగం-మనోవ్యధా కారు మబ్బుల్లా కమ్ముకున్నప్పుడు ఆ విషాదా గీతాన్ని ఆలాపించి ఆవేదన చల్లార్చుకుంటూంటాను. ఈవిధంగానే నాగమ్మ స్థానం చేరుకుంటా నింక. మళ్ళీ యీ ఇంటికి వచ్చినప్పుడైనా నన్ను జ్ఞాపకం తెచ్చుకో రాజూ!...'

బాధతో శకుంతలా దేవివైపు కన్నెత్తి చూచాడు రాజు. ఆమె దగ్గరకుభాశీస్సులు పొంది కదిలాడు.

కాలేజీలో రాజు చదువుకునే రోజుల్లో రెండు మూడు సార్లు ఉత్తరాలు కూడా వ్రాశాడు. కాని జవాబిచ్చేందుకు శకుంతలాదేవి ఇహ లోకంలో లేదని తెల్సుకోలేకపోయాడు.

ఈనాడామె పాడే పాటలోని భావం, తనకు బాగా తెల్సినా ఆమెకు సానుభూతి చూపించేందుకైనా ఏ వ్యక్తీ వద్దని చెప్పుతూ తరించిన అతీతురాలు శకుంతలా దేవి—





మధు:- ఒరే రామూ! నా నానగారు నాకు క్రొత్త బట్టలు చాలా తెచ్చారు నీకు తెలుసా?

రాజు.- ఒరే మధు:- మీ నానగారు నీకు తెచ్చిన క్రొత్త బట్టలు ఎన్ని రకములో నాకు చూపవూ? నేనున్నూ కొనుక్కొంటా?

మధు:- నాకు మా నాన్నగారు శాండో బనీన్లు, డ్రాయర్లు, అబ్బో ఎన్నో తెచ్చారు. ఇవి చూడు.

పిల్లలకు, పెద్దవారికి అనేక సయిజులలో బనీన్లు, డ్రాయర్లు, ఆడవారి బాడీలు, తయారుచేయువారు

రాజగోపాల్ నిట్టింగ్ కంపెనీ:—
తిరుపూరు.

సరి క్రొత్త రకములు 'మెరినా బ్యూటీ' యింటర్‌లాక్ బనియన్లు, ప్లయిన్ బనియన్లుకు, వెంటనే వ్రాయండి.

దొరుకు చోటు:—

రాజగోపాల్ బనియన్ స్టోర్సు. 90. గిడ్డంగి వీధి, మద్రాసు-1

స్టాకిస్టు, అండ్ ఏజంట్సు:—

శ్రీ బాలాజీ బనియన్సు, (హోల్ సేల్ మర్ చంట్సు,) విజయవాడ (ఆంధ్ర ప్రదేశ్)